1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 224 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 11 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 224 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 11 July 2025 PAGES : 8 PRICE : 3/-

## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..

### ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం



**విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతామని ప్రకటన**

**అమ్మ పేరుతో మొక్క నాటాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందన**

**కొత్తచెరువులో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో వెల్లడి**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని హామీ**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మానవ వనరుల అభివృద్ధి -మిగతా 2లో

## సత్యసాయి శత జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

సత్యసాయి శత జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర పండుగగా ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పుట్టపర్తిలో సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సవిత, సత్యకుమార్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సత్యసాయి ట్రస్ట్, ప్రభుత్వం సంయుక్తంగా శత జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని చెప్పారు. సత్యసాయి ప్రారంభించిన కార్యక్రమాలను ట్రస్ట్ కొనసాగించడంతో పాటు కొత్తగా మరికొన్నింటిని చేపట్టడాన్ని సీఎం అభినందించారు. ఉత్సవాలకు వేదికల ఏర్పాట్లు, రవాణా, భద్రత, వసతి, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ భక్తుల రాకపోకలు, పర్యటక ప్రోత్సాహం, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు ఈ ఉత్సవాలు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ట్రస్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని చెప్పారు. సత్యసాయి శత జయంత్యుత్సవాలను నవంబర్‌లో నిర్వహించనున్నారు.

## 200 కంపెనీలకు మెయిళ్లు.. వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా వివిధ సంస్థలకు మెయిళ్లు పెట్టడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. పెట్టుబడులను అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలను మంత్రివర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళు పెట్టారని తెలిపారు. వైకాపా కుట్రలపై విచారణకు ఆదేశిస్తామని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు.

**మంత్రులు సంతృప్తికరంగా పనిచేయడం లేదు**

మంత్రులెవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను కించపరిస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని సీఎం చెప్పారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందన్నారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారని చంద్రబాబు ఆక్షేపించారు. జగన్ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలన్నారు.

## ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి.. ఆ విషయం డీకే శివకుమారే చెప్పారు: సిద్ధరామయ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. “సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. ‘కుర్చీ ఇప్పుడు -మిగతా 2లో



## 100 ఏళ్లయినా ఏఐ ఈ పని చేయలేదు బిల్‌గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 10)

కృత్రిమ మేధ తో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతూనే ఉంది. అయితే, వాటివల్ల కొత్త ఉపాధి అవకాశాలు లేకపోలేదనేది నిపుణుల మాట. ఈ అంశంపై తాజాగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లయినా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదని అన్నారు. ఇక, కోడింగ్‌కు కూడా మానవ మేధ అవసరమని అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.“ప్రోగ్రామింగ్ రంగంలో ఏఐ మనకు అసిస్టెంట్‌గా వ్యవహరిస్తుంది. డీబగ్గింగ్ లాంటి బోరింగ్ అంశాల్లో సాయం చేస్తుంది. అంతేగానీ, పూర్తిగా ప్రత్యామ్నాయంగా మారదు. ప్రోగ్రామింగ్‌లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది ఏంటంటే.. -మిగతా 2లో



## జగన్ మాయమాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

**జగన్ మాయమాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు: మంత్రి గొట్టిపాటి**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

విద్యార్థుల చదువులకు రూ.10వేల కోట్లు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం తమదని ఏపీ మంత్రి గొట్టిపాటి -మిగతా 2లో

## ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ

**8 రోజుల విదేశీ పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధాని**

**ఒకే పర్యటనలో మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు**

**2014 నుంచి మోదీకి ఇప్పటివరకు 27 అంతర్జాతీయ పురస్కారాలు**

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 10)

ప్రధాని మోదీ తన ఎనిమిది రోజుల విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఒకే పర్యటనలో ఏకంగా మూడు దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను స్వీకరించిన ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా బ్రెజిల్, నమీబియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రధాని మోదీకి అందించి సత్కరించాయి. 2014లో అధికారం లోకి వచ్చిన నాటి నుంచి మోదీ విదేశీ ప్రభుత్వాల నుంచి అందుకున్న అంతర్జాతీయ పురస్కారాల సంఖ్య దీనితో 27కు చేరింది.

మొత్తం 8 రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాతో సహా ఐదు దేశాలను సందర్శించారు. గ్లోబల్ సౌత్‌లో భారతదేశ ప్రభావాన్ని పెంచడం, ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేయడం, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యాలు.బ్రెజిల్‌లో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న మోదీ.. ప్రపంచ ఆర్థిక పాలన, సుస్థిర అభివృద్ధి వంటి -మిగతా 2లో



## మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు

**చంద్రబాబుపై జగన్ విమర్శలు**

**నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి**

**మీ ఫ్యాక్టరీల కోసమేనా ఈ కుట్ర అంటూ సర్కారుపై జగన్ ఆరోపణల వర్షం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారిపోయాయంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో -మిగతా 2లో



## దలైలామా వారసుడు చైనా నుంచి మాత్రం రాడు

**స్వేచ్ఛా ప్రపంచం నుంచే కొత్త ఆధ్యాత్మిక గురువు వస్తారని వెల్లడి**

**దలైలామా ఎంపిక ప్రక్రియలో చైనాకు ఎలాంటి పాత్ర ఉండదని స్పష్టీకరణ**

**ప్రజాస్వామ్య విలువలు లేని చైనాకు ఈ విషయంలో హక్కు లేదన్న ఖండూ**

**ప్రస్తుత దలైలామా 130 ఏళ్లు జీవించాలని ఆకాంక్ష**

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 10)

టిబెటన్ల తదుపరి ఆధ్యాత్మిక గురువు దలైలామా ఎంపిక విషయంలో చైనాకు ఎలాంటి పాత్ర ఉండదని, దలైలామా వారసుడు చైనా నుంచి రాడని అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ తేల్చి చెప్పారు. భవిష్యత్తు దలైలామా స్వేచ్ఛా ప్రపంచం నుంచే వస్తారని, ప్రజాస్వామ్య విలువలు లేని చైనా ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఢిల్లీలో పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

తదుపరి దలైలామా ఎంపిక ప్రక్రియపై చైనా చేస్తున్న వాదనలను పెమా ఖండూ తోసిపుచ్చారు. “చైనా ఈ విషయంపై ఎందుకు అభ్యంతరం చెబుతోందో నాకు అర్థం కావడం లేదు. దలైలామా వ్యవస్థ చైనాలో లేదు. -మిగతా 2లో





## జగన్ అంటే జనం అనే విషయం మరోసారి నిరూపితమయింది

**బంగారుపాళ్యంలో హిట్లర్ నాటి నాజీ పాలన కనిపించిందని మండిపాటు**

**వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేసి భయోత్పాతం సృష్టించారన్న భూమన**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 10)

మామిడి రైతులకు భరోసా ఇచ్చేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంగారుపాళ్యం పర్యటనకు వస్తే, ప్రభుత్వం హిట్లర్ కాలం నాటి నాజీ పాలనను తలపించేలా వ్యవహరించిందని టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ పర్యటనను అడ్డుకునేందుకు అధికార -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..

శాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొంది, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి లోకేశ్ "మెగా పీటీఎం-2.0" (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ గారు సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. ఒక్క విద్యాశాఖ ద్వారానే ఆ కోటి మొక్కలు నాటి చూపిస్తాం" అని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ తెలిపారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటలు, పాటలు, యోగా వంటి వాటిలో కూడా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రుల తర్వాత అంతటి ఉన్నత స్థానం వారిదేనని కొనియాడారు. పాఠశాలల్లో ఎలాంటి రాజకీయాలకు తావులేదని, విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి.. ఆ విషయం డీకే శివకుమారే చెప్పారు: సిద్ధరామయ్య

ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు.

నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు.

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

# 100 ఏళ్లయినా ఏఐ ఈ పని చేయలేదు బిల్‌గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు

క్లిష్టమైన సమస్యను సృజనాత్మకంగా పరిష్కరించడం. దాన్ని మెషిన్స్ చేయలేవు. ప్రోగ్రామింగ్‌కు జడ్జిమెంట్, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు అనుకూలంగా సర్దుబాటు అవసరం. ఈ లక్షణాలు ఏఐలో లోపించాయి" అని బిల్‌గేట్స్ అన్నారు. ఇక, కోడింగ్ రాయడమంటే కేవలం టైపింగ్ చేయడం కాదు.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. మానవ మేధకు ఉండే సృజనాత్మకతకు ఏ అల్గారిథమ్ సరిపోదు అని అభిప్రాయపడ్డారు. గతంలోనూ బిల్‌గేట్స్ దీనిపై మాట్లాడిన సంగతి తెలిసిందే. కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత, పరిస్థితులకు తగ్గట్టుగా సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనే లక్షణాన్ని ఏఐ ఇంకా సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని నాడు చెప్పారు. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసే అవకాశం ఉందని ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా వేసింది. అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగొచ్చని ఆశాభావం వ్యక్తంచేసింది. దీనిపైనా గేట్స్ స్పందిస్తూ.. ఏఐ వల్ల పొంచి ఉన్న ముప్పు గురించి తానూ ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. అయితే, కృత్రిమ మేధను తెలివిగా వినియోగించుకుంటే.. మన ఉత్పాదకత పెరగడంతో పాటు మరింత ఎక్కువ ఖాళీ సమయం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

# మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు

బయటపడిందని మండిపడ్డారు.

**బంగారుపాళ్యం ఘటనపై వక్రీకరణలా?**

బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

**మీ చర్యలే నష్టాలకు నిదర్శనం**

మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.

**మా పాలనతో పోల్చుకోండి**

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**అన్ని పథకాలకూ మంగళం పాడారు**

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ-క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.

# జగన్ మాయమాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

రవికుమార్ అన్నారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో పీటీఎం 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 450 మంది విద్యార్థులకు ఉచితంగా మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. అర్హులందరికీ 'తల్లికి వందనం' నిధులు అందేలా చూడాలని ఆయన ఆదేశించారు. జగన్ మాయమాటలను మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని.. ఒకసారి నమ్మి మోసపోయినందుకే రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.

# ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ

అంశాలపై ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. అలాగే, అర్జెంటీనాతో వాణిజ్యం, పెట్టుబడులు, వ్యవసాయం, రక్షణ రంగాల్లో సహకారంపై చర్చించగా.. ఘనా, నమీబియా దేశాల్లో మౌలిక వసతులు, విద్యా భాగస్వామ్యాలపై దృష్టి సారించారు. కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడ్డాయి.

# జగన్ అంటే జనం అనే విషయం మరోసారి నిరూపితమయింది

యంత్రాంగం అన్ని విధాలా ప్రయత్నించిందని, భయానక వాతావరణం సృష్టించిందని ఆయన ఆరోపించారు. మామిడి రైతులకు అండగా నిలిచేందుకు, వారి సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జగన్ బంగారుపాళ్యం వస్తే, కూటమి ప్రభుత్వం భయపడిపోయిందని భూమన అన్నారు. "మా నాయకులకు నోటీసులు ఇచ్చారు. పలువురిని గృహ నిర్బంధం చేశారు. బంగారుపాళ్యం వెళ్లే అన్ని దారుల్లో అడ్డంకులు సృష్టించారు. అయినా జగన్ అంటే జనం అని మరోసారి నిరూపితమైంది. గుట్టలు, కొండలు దాటుకుని ప్రజలు, రైతులు జగన్‌ను చూసేందుకు తరలివచ్చారు. ఈ జన ప్రవాహం చూశాక కూటమి ఓటమి ఖరారైంది" అని ఆయన జోస్యం చెప్పారు. జగన్ పర్యటన ఒక సెట్టింగ్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను భూమన ఖండించారు. జగన్ పర్యటన ఖరారైన తర్వాతే ప్రభుత్వం కిలో మామిడికి రూ.6 ఇచ్చేందుకు ముందుకొచ్చిందని, అంతకుముందు రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. దగా పడ్డామన్న ఆవేదనతో వచ్చిన రైతులు, తమ కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా రైతులు రోడ్లపై మామిడికాయలు పారబోసి తమ కడుపుమంటను వెళ్లగక్కారని భూమన తెలిపారు. దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుడు వైఎస్ జగన్ అని ఆయన పేర్కొన్నారు.

## దలైలామా వారసుడు చైనా నుంచి మాత్రం రాడు

దానిని ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని టిబెటన్ బౌద్ధులు మాత్రమే గుర్తిస్తారు. కాబట్టి ఇందులో చైనాకు ఎలాంటి పాత్ర లేదు," అని ఆయన అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవించే దేశం నుంచే తదుపరి దలైలామా వస్తారని ఖండూ వివరించారు.

ప్రస్తుత 14వ దలైలామా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని, ఆయన 130 ఏళ్ల వరకు జీవిస్తారని ఆయనే స్వయంగా చెప్పారని పెమా ఖండూ గుర్తుచేశారు. దలైలామా దీర్ఘాయుష్షుతో ఉండాలని తామంతా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత దలైలామా కాలం చేసిన తర్వాతే, సుమారు 600 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయ పద్ధతుల ప్రకారం తదుపరి వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ మొదలవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మండలంలో ఇంటింటికి టీడీపీ నేతలు







(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 10)

కొనకనమెట్ల మండలం ఇరసలగుండం, చినమనగుండం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ , అధ్యక్షతన జరిగింది. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేసే కరపాత్రాలను పంచి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొన్నలూరులో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 10)

స్థానిక జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచన మేరకు చదువుల పండగ మెగా పిటిఎంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా తమ విద్యార్థులను కళాశాలకు పంపించాలని విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు. అలాగే విద్యార్థులను ఇంటిదగ్గర చదివించి ఉన్నత స్థానాన్ని తీసుకొని రావాలని ఆయన అన్నారు. తహసీల్దార్ వి.పుల్లారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్నది సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులకు కళాశాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు సొంత నిధులతో విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు, విద్యార్థి తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మండవ మురళి, గంధం నరసయ్య, రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి బాబాను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తజనం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 10)

కనిగిరి సాయి బాబా దేవాలయంలో గురువారం సాయిబాబా అఖండ సాయి నామ సప్తాహము,గురుపౌర్ణమి కార్యక్రమంకు భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు ప్రత్యేకించి మహిళలు బాబాను దర్శించుకునేందుకు తరలి వచ్చారు. దేవస్థానం సాయంత్రం వరకు క్యూలైన్లు కిక్కిరిసి భక్తజనం సందోహంతో నిండిపోయాయి. బాబా వారికి ఉదయం వేదపండితులు అభిషేకం వైభవంగా నిర్వహించి అలంకరించారు. తొలుత ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేదపండితులు ఆశీర్వచనం అందించి సత్కరించారు. డీసీఎంస్ ఛైర్మన్ శ్యామల కాశి రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యారవ శీను దంపతులు పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులు వేలాదిమంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంను పుష్పాలు పత్రాలతో సుందరంగా అలంకరించారు. బాబా అన్నసంతర్పణ కార్యక్రమంలో సుమారుగా 7 వేలు మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త





కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఉపా ధ్యక్షుడు తంగుటూరి గోవింద రావు, వీసీ రామశాస్త్రి, సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, శ్రీరాం మురళి, సాంబశివరావు కమిటీ సభ్యులు, రాచమడుగు సంజీవయ్య, మునగా ప్రసాదు, బచ్చు వెంగళరావు గుప్త, పల్లా మాలకోండ్రా యుడు, ఇన్నమూరి సుబ్బారావు ,టీవి కృష్ణారెడ్డి,రాచళ్ళ నరేష్, పాల్వాది జయరాం,మారెళ్ళ ఉమాకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



# ఎసిబికి చిక్కిన అవినీతి చేప

### రూ.35 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ
### సబ్ రిజిస్ట్రార్ కృష్ణమోహన్‌రావు

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 10)**

గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్ ఎన్ కృష్ణమోహన్ రావు రూ.35 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎసిబి ఇన్‌ఛార్జి (తరువాయి 4లో...)

# మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ బాటలు

### విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే తల్లికి వందనం
### ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి
### పీటీఎం 2.0లో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్
### 452 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 10)**

అద్దంకి నియోజకవర్గ విద్యార్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రెండో దశలో సైకిళ్లను పంపిణీ చేశారు. గురువారం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల జెడ్పీ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ, సీఎస్ఆర్ నిధులతో తయ్యారు చేయించిన 452 సైకిళ్లను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విద్యా వ్యవస్థ బాగుంటేనే, దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తల్లిదండ్రులుగా మీరు పడుతున్న కష్టం మీ పిల్లలకు ఉండరాదనే కూటమి ప్రభుత్వ తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని వివరించారు. రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. బాల, బాలికలే ఈ దేశ సంపద అని చెప్పిన మంత్రి గొట్టిపాటి... కూలీ, నాలీ చేసుకుంటూ, తినీ తినకా పిల్లలను కష్టపడి చదివించుకునే తల్లిదండ్రులను అభినందించారు. విద్యతోనే అందరూ ఉన్నత స్థాయికి వెళ్తారనే ఉద్దేశంతోనే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా... కూటమి ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ పథకాలను 4




# రోజుకు 500 బేళ్లు కొనుగోలు చేయాలి

### రిజక్షన్ పేరుతో రైతుల పంటను వెనక్కి పంపొద్దు
### పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
### కొరిశపాడులో మరో పొగాకు కొనుగోలు కేంద్రానికి హామీ
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 10)**

పొగాకు రైతుల నుంచి రోజుకు 500 బేళ్ల పొగాకు కొనుగోలు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కంపెనీ ప్రతినిధులకు, ఏజెన్సీ నిర్వహకులకు, ఐటీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జే.పంగులూరు పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం నాడు మంత్రి గొట్టిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరును రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. రిజక్షన్, క్వాలిటీ పేరుతో పొగాకును వెనక్కి పంపడంతో పాటు మందకొడిగా సాగుతున్న కొనుగోళ్ల వ్యవహారంపై పలువురు రైతులు మంత్రి గొట్టిపాటికి ఫిర్యాదు చేశారు.

దీనిపై స్పందించిన మంత్రి పండిన చివరి పొగాకు ఆకును కూడా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. పొగాకు రైతులు నష్ట పోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మామిడి, కోకో, పొగాకు పంటల విషయంలో ప్రభుత్వం రైతులకు మద్ధతుగా అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. పొగాకు పంట కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.270 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. దేశ చరిత్రలో పొగాకు పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడం చారిత్రాత్మక విషయమని.., అది ఆంధ్రప్రదేశ్ లోనే సాధ్యమని ఆయన తెలిపారు. పొగాకు రైతుల అభ్యర్థన మేరకు... కొరిశపాడులో త్వరలోనే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. (తరువాయి 4లో...)



# కొండపి, హెచ్ఎంపాడు స్టేషన్‌లను వార్షిక తనిఖీ

### స్టేషన్ పరిధిలలో నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులపై ఆరా
### పలు రికార్డుల పరిశీలన
### పక్కా ప్రణాళికతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి
### మహిళలు, చిన్నారుల పై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రత్యేక దృష్టి సారించాలి
### గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి




**(షణ్ముఖ వెలుగు, కొండపి, హెచ్ఎంపాడు, జులై 10)**

వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌తో కలిసి కొండేపి , హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. ముందుగా ఐజి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లలో నిర్వహిస్తున్న, ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్లు, పలు రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచుకోవాలని, ప్రతి అంశాన్ని రికార్డులలో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని, రికార్డులు అప్డేట్ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని తెలిపారు. రికార్డ్, పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. విచారణ దశలో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, దీర్ఘకాలంగా కేసులు (తరువాయి 4లో...)

# పంటపొలాల్లో చిన్నారి మృతదేహం

### తల్లి కడుపుకోతకు కారకులు ఎవరు ?
### అంగన్‌వాడీ టీచర్ పై అనుమానం వ్యక్తం చేస్తున్న బంధువులు
### శోకసంద్రంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు
### రెండు రోజులు రాత్రి పగలు తేడా లేకుండా
### జల్లెడ పట్టిన పోలీసులు





**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 10)**

మండలంలోని లింగోజిపల్లె గ్రామంలో రెండు రోజుల క్రితం తప్పిపోయిన మూడేళ్ళ బాలుడు పొదిలి లక్షిత్ మృతదేహం పంటపొలాలలో కలకలం రేపింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లింగోజిపల్లె గ్రామానికి చెందిన సురేఖ గొట్లగట్టు గ్రామంలో పెళ్లిచేసుకోగా మొదటిసంతానం పొదిలి లక్షిత్ పుట్టినతరువాత రెండవ కాన్పు ఆడపిల్ల(40రోజులు)అయి పుట్టింటికి విశ్రాంతి కోసం వచ్చింది. కొన్నిరోజులు పుట్టింటిలో ఉండవలసి వస్తుందని కుమారుడు లక్షిత్‌ను తీసుకొని మంగళవారం ఉదయం 8-30నిముషాలకు అదే గ్రామంలోని అంగన్వాడీ స్కూలుకి తీసుకొని వెళ్లి తన కుమారుడిని జాగ్రత్తగా చూసుకోవాలని విడిచి పెట్టి, వెంటనే నాకు తెలియజేస్తే వెంటనే తీసుకొని వెళతాను అని చెప్పి ఇంటికి వెళ్ళింది. మధ్యాహ్నం భోజనం సమయం కావడంతో కుమారుడికి గోరుముద్దలు తినిపించాలని అంగన్వాడీ స్కూల్ దగ్గరికి వెళ్లి తన కుమారుడికి అన్నం తెచ్చాను అని చెప్పగా అంగన్‌వాడీ టీచర్ మీ అబ్బాయి 11 గంటలకే ఇంటికి వెళ్ళిపోయాడు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో, ఏమి తోచని ఆ తల్లి తన కుమారుడిని వెతుక్కుంటూ వచ్చి గ్రామస్తులకు చెప్పడంతో వెంటనే గ్రామస్తులు ఆ తల్లితో కలిసి వెతకడం ప్రారంభించి ఆచూకీ తెలియపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరా సాయంతో చుట్టుపక్క ప్రాంతాలను జెల్లడ పట్టినా ఆచూకీ తెలియకపోవడంతో వెంటనే క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో బృందాలుగా ఏర్పడి రాత్రి పగలు రెండురోజులు వెతికినా బాలుడి జాడ తెలియలేదు. గురువారం ఉదయం సురేపల్లె గ్రామప్రజలు పొలం పనులకు వెళ్లగా అక్కడ ఒక మహిళ పొలంలో పనికి వెళ్లి బాలుడి మృతదేహాన్ని గుర్తించి వెంటనే చుట్టుపక్కల వారికి కేకలు వేయగా వెంటనే పోలీసులకు స్థానికులకు తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు పెద్దఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని బాలుడి మృతదేహం చూసి తల్లి రోదిస్తుంటే చూపరులు అందరూ శోకసంద్రంలో మునిగిపోయారు. సంఘటనా స్థలంలోనే పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బాలుడి మృతదేహాన్ని (తరువాయి 4లో...)



# పంటపొలాల్లో చిన్నారి మృతదేహం





తల్లితండ్రులకు అప్పగించి పోస్టుమార్టం రిపోర్ట్ రాగానే బాలుడు ఎలా చనిపోయాడు అనేది తెలియజేస్తామని పోలీసులు తెలిపారు. కానీ బాలుడి మృతదేహం బట్టి చుస్తే కాళ్ళకి కట్టేసి కొట్టి చంపినట్లుగా ఉందని నిందితులకు కఠినంగా శిక్షించాలని తల్లితండ్రులు, స్థానికులు డిమాండ్ చేశారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి**

గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పొదిలి లక్షిత్ ని ఎవరో హత్యచేసి పొలాలలో పడేసారన్న సమాచారంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, ఏమి చేసినా ఆ తల్లి కడుపుకోతను తీర్చలేమని దోషులు ఎవరైనా వారికి కఠినంగా శిక్షపడేలా చేస్తామన్నారు. ఇంత చిన్న వయసున్న చిన్నారిని ఇంత కర్కషంగా ఒక సైకోలాగా హతమార్చడానికి తెగించారంటే వాళ్ళు ఎంతటి దుర్మార్గులో తెలుస్తుందన్నారు. సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు సిబ్బందితో కలిసి రాత్రి పగలు తేడాలేకుండా ఎంతో కష్టపడి విధులు నిర్వర్తించారని దోషులకు ఎలాంటి శిక్ష పడాలంటే ఇలాంటి పనులు చేయాలన్న ఆలోచన వచ్చినా వణుకు పుట్టాలని పోలీసులు తప్పకుండా తొందరలోనే నిందితులను పట్టుకుంటారని తెలియజేస్తూ చిన్నారి యొక్క తల్లితండ్రులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**నిందితులను ఎన్ కౌంటర్ చేయాలి**
**సర్పంచ్ ఎం డి బాషా**

ఎల్ కోట గ్రామ సర్పంచ్ ఎం డి బాషా సంఘటనా స్థలంలో పోస్టుమార్టం పనులు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండి తనవంతు సహకారం అందించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాను నాలుగేళ్ల మూడు నెలల నుండి ఇక్కడ సర్పంచ్ గా విధులు నిర్వర్తిస్తున్నానని, ఇలాంటి సంఘటన ఎప్పుడూ తన జీవితంలో చూడలేదన్నారు. పసిపిల్లాడు అని కూడా చూడకుండా ఇంత దారుణానికి వడిగట్టిన వాళ్లను వదలకూడదన్నారు. నిందితులు ఎవరు అని తేలినప్పుడు వాళ్ళని ఎన్‌కౌంట‌ర్ చేయాలని కోరుతున్నానని, అప్పుడే గాని ఇలాంటి వాళ్లకి బుద్ధిరాదన్నారు. చిన్నపిల్లాడి మృతదేహం చూస్తే కన్నీరు ఆగడం లేదని, చూసేవాళ్ళకి మాకే ఇలా ఉంటే ఆ బాలుడిని కన్న తల్లితండ్రులకు ఏమి చెప్పి ఓదార్చాలో తెలియడం లేదన్నారు. ఇందులో అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యం కూడా ఉందని, పిల్లల్ని మీ మీద ఎంతో నమ్మకంతో మీ దగ్గర వదిలి వెళ్తారని, అప్పుడు మీ పిల్లల కన్నా ఎక్కువ జాగ్రత్తగా చూసుకొనే బాధ్యత మీకు లేదా అని అంగన్వాడీ సిబ్బంది పై అసహనం వ్యక్తం చేసారు.

# కొండపి, హెచ్ఎంపాడు స్టేషన్‌లను వార్షిక తనిఖీ






పెండింగ్ లో ఉండుటకు గల కారణాలను సమీక్షించి, క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో కేసుల్లో విచారణ వేగవంతం చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, గుడ్ ట్రైల్ మానిటరింగ్ ద్వారా కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల కేసులలో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలని, అనుమానాస్పద వ్యక్తుల యొక్క ఫింగర్ ప్రింట్ సేకరించి వారి గత నేరచరిత్ర గూర్చి వాకబు చేయాలి. పాత, కొత్త నేరస్థులపై నిరంతర నిఘా ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను సామరస్యంగా విని సమస్య పరిష్కారమయ్యేలా వారితో మెలగాలని తెలిపారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలను కట్టడి చేయడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి ఆప్ గురించి , వారి కి గల రక్షణ చట్టాల గురించి శక్తి టీం బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసువారి సహాయాన్ని పొందేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు. ప్రతి గ్రామ పరిధిలో పల్లెనిద్రలు చేస్తూ సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని గొడవలకు ఆస్కారం లేకుండా చూడాలని తెలిపారు. నేరం జరిగేందుకు అవకాశం ఉన్న ప్రతి ప్రదేశాలలో, వాణిజ్య సముదాయాలు, నిర్మానుష ప్రదేశాలలో సీసీ కెమెరాలు అమర్చేలా చూడాలని తెలిపారు. డ్రోన్ కెమెరాల వినియోగం మరింత పెంచుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆనవాయితీగా జరిగే జాతరలు, ఉత్సవాలను పర్యవేక్షణ చేస్తూ, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు, అవాంఛనీయ శక్తుల ఆగడాలకు అవకాశం లేకుండా పటిష్ఠ నిఘాని ఏర్పాటు చేయాలి. నేటి కాలంలో ఎక్కువగా జరుగుతున్న రహదారి ప్రమాదాలలో ద్విచక్ర వాహనం వినియోగించే వారే అధికం హెల్మెట్ ధరించకపోవడం వలన చాలామంది మృత్యువాత పడుతున్నారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ కేసులను ఛేదించాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేసేలా కృషి చెయ్యాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని అరికట్టాలని, పాత నేరస్థులు రిపీటెడ్ అఫెండర్స్ పై నిఘా ఉంచాలని, పెట్టి కేసులను నమోదు చేయాలన్నారు. రోడ్డు సేఫ్టీ నియమాలు, సైబర్ నేరాలు, చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్గించాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల మహిళా పోలీసులతో సమావేశమయి వారి పనితీరును సమీక్షించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క సంక్షేమంలో రాజీ పడవద్దని, వారి యొక్క ప్రతి సమస్యను తెలుసుకుని దానికి అనుగుణంగా వారికి విధులు కేటాయించాలని తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, కొండేపి సీఐ సోమశేఖర్, కనిగిరి సీఐ ఖాజావలి, పామూరు సీఐ భీమా నాయక్, కనిగిరి సబ్ డివిజన్ ఎస్ఐలు ప్రేమ్ కుమార్, మాధవరావు, హనోక్, రమేష్ బాబు, శ్రీరామ్, కోటయ్య, సిబ్బంది ఉన్నారు.

# ఎసిబికి చిక్కిన అవినీతి చేప



డిఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ బాష తన తల్లిపేరున ఉన్న ఆస్తిని గిఫ్ట్ డీడ్ కింద రిజిస్టర్ చేయించాలని సబ్ రిజిస్ట్రార్‌ను సంప్రదించారు. ఈ క్రమంలో రిజిస్టర్ కృష్ణమోహన్ రూ.50 వేలు డిమాండ్ చేయగా చివరకు రూ.35 వేలకు బేరం కుదుర్చుకున్నారన్నారు. ఖాదర్ భాష తమకు ఈ విషయంపై ఫిర్యాదు చేయడంతో మధ్యవర్తుల ద్వారా ఆ నగదును గురువారం సాయంత్రం రిజిస్ట్రార్ చేతికి అందించారు. రిజిస్టర్ లంచం తీసుకున్న వెంటనే తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. ఖాదర్ బాష డబ్బు తీసుకుని వచ్చిన తర్వాత కార్యాలయం నుంచి బయటకు వెళ్ళిన రిజిస్టర్ కొంత దూరంలో ఆ నగదు తీసుకుని తన ఫ్యాంటు జేబులో పెట్టుకోవడం జరిగిందన్నారు. తీసుకున్న నగదు, ఫ్యాంట్‌కు కెమికెల్ టెస్టు చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ జరిగింది. అనంతరం ఆయన ఇంటిలో కూడా సోదాలు నిర్వహిస్తామన్నారు. నెల్లూరు కోర్టుకు తరలించనున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ దాడిలో ఎసిబి ఎస్ఐ శేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ బాటలు









అమలు చేస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఒక్కరు మాత్రమే చదువుకోండని కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి అమలు చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు సెల్ ఫోన్ లకు , మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హితవు పలికారు.






**అర్హులైన అందరికీ తల్లికి వందనం :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మొదటిసారి తల్లికి వందనం పథకం అందని వారికి, వారి తల్లుల ఖాతాల్లో ఎందుకు జమ కాలేదో తెలుసుకుని తల్లికి వందనం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉచిత గ్యాస్ పథకం అమలులోనూ అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన విధంగా రంగుల పిచ్చితో లక్షలు వృథా చేయకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా అన్ని సంక్షేమ పథకాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్లు పెంచడంతో పాటు ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అమలు చేయడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా ప్రజా పాలన చేస్తుందన్నారు. పథకాల అమలు, పాఠశాల పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు.. కొరిశపాడు జెడ్పీ పాఠశాలలో బాల బాలికలకు అదనపు వాష్ రూమ్ లు, రెస్ట్ రూమ్ తో పాటు పాఠశాలలో అదనపు వసతులు కల్పిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. పీటీఎం 2.0 సమావేశం అనంతరం మేదరమెట్ల, సోమవరప్పాడు ఎస్సీ కాలనీలో 25 కుటుంబాలకు శాశ్వత భూ హక్కు పత్రాలను మంత్రి గొట్టిపాటి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కావద్దు, మీ జీవితాన్ని వృథా చేసుకోవద్దని వివరించారు. మాదకద్రవ్యాల నిరోధానికి అన్ని పాఠశాలల్లో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేశామన్నారు. మీ ముందు ఉన్న అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకుని ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, ఎంపీపీ సాదినేని ప్రసన్న కుమారి, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు అంజనాదేవి, ఎంపీడీవో, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 500 బేళ్లు కొనుగోలు చేయాలి



**రైతుల కష్టంతో డ్రామాలు...**

రైతులు కష్టపడి పండించిన మామిడి పంటను రోడ్లపై పారబోసి వాహనాలతో తొక్కించిన జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం లేకుండా అదనపు ధరతో మామిడి పంటను కొనుగోలు చేస్తున్నా... వైసీపీ అసత్య ఆరోపణలతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా పాలన సాగుతుందన్నారు. రాష్ట్రానికి వెన్నుముక అయిన అన్నదాతకు ఎటువంటి కష్టం, నష్టం లేకుండా అన్ని చర్యలూ చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు పలువురు అధికారులు, ఐటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి హాజరైన పొదిలి ప్రతిపాదిత ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఇమాంసా



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**

విశ్వనాధపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా పొదిలి ప్రతిపాదిత ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఇమాంసా హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెమ్మని బాల వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమాంస మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని సరిపడినంత మంది ఉపాధ్యాయులతో పనిచేస్తున్నా యన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుకు చక్కని విద్యాబోధన జరిగే విధంగా కృషి చేస్తున్నా రన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకుని అనవసరంగా డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సుకన్య, వార్డ్ కోర్డినేటర్ సుబ్బయ్య, బాషా, నరసింహారావు, ఖాసీం, మస్తాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవాబ్‌మిట్ట స్కూల్లో పేరెంట్స్, టీజర్స్ మీటింగ్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**

పొదిలి నవాబుమిట్ట స్కూల్లో గురువారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో టీడీపీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన సంస్కరణలు ఎన్నో తెచ్చారన్నారు. విద్యార్థుల పై రాజకీయ ప్రభావం లేకుండా బ్యాగులు, పుస్తకాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, నవాబు మిట్ట బూత్ కన్వీనర్ షేక్ యాసిన్ , మునగపాటి మదర్ వలి, షేక్ గౌస్ బాషా, స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా ప్రదర్శన

**మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 10)**

మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హుల జాబితాలు జులై 10వ తేదీన ప్రతి రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించడం జరిగిందని, రైతులందరూ ఆ జాబితాలను పరిశీలించి పేర్లు లేని వారు వినతులను సమర్పించేందుకు చివరి తేదీ ఈ నెల 13 అని ఉలవపాడు మండల వ్యవసాయ అధికారి డి. విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 10,893 మంది రైతులకు గాను 5339 మంది రైతులను అర్హులుగా గుర్తించామని తెలిపారు. ఇప్పటికే 73 మంది రైతులు వినతి పత్రాలను సమర్పించగా ఆ రికార్డులను రెవెన్యూ అధికారులకు పంపామని వివరించారు. కౌలు రైతులకు సంబంధించి సైట్ ఓపెన్ అయిందని ఈ క్రమంలో సిసిఆర్సి కార్డులను చేయించుకోవాలని కోరారు.

# పిల్లల ప్రవర్తన తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలి

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**విద్యార్థినులకు గుడ్, బ్యాడ్ టచ్,**
**మాదక ద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు,**
**రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ**
**ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి**
**ఉన్నత లక్ష్యాలు సాధించేలా తమ వంతు కృషి చేయాలి**
**మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

సింగరాయకొండ, గురుకులం బాలికల పాఠశాల, జూనియర్ కాలేజీ నందు గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ ,టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ విద్యార్థినిలకు గుడ్ , బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ పై , మహిళలు బాగా కష్టపడి ఉన్నత స్థాయికి ఏవిధంగా ఎదిగారో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించారు. ఈ ఆత్మీయ సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు దిశా, నిర్దేశం చేశారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఇతర విద్యార్థుల పట్ల, ఆడపిల్లల పట్ల, సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించాలన్నారు. ఆడపిల్లలు తమ తల్లిదండ్రులను తప్ప వేరే ఎవరిని నమ్మి మోసపోరాదని, సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన పెంచుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని ఏదైనా సమస్య వచ్చిన తల్లిదండ్రులకు చెప్పాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. మహిళలు చాలా శక్తివంతులని క్రమశిక్షణగా చదువుకోవాలని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించుటకు అవిశ్రాంతముగా కృషి చేయాలని విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలించారు. ఫోన్లో అనవసరమైన, తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు.

వారి కుటుంబ సభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మార్కుల కోసం వెంపర్లాడకుండా వారి క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు చెప్పారు. మైనర్లు వాహనాల డ్రైవింగ్ చేస్తూ చాల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారిని జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిలుపుదల చేసి, వారి బంగారు భవిష్యత్తు పాడవకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వారికి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించి, వాటిని అందుకోవడానికి ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని సూచించారు. మైనర్ బాలికలు/మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా మానవ మృగాళ్ల బారిన పడి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి రక్షణకు ప్రకాశం జిల్లా పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఆడపిల్లలపై అఘాయిత్యాలు పునరావృతం కాకుండా, పాఠశాలలు/కళాశాలలో పోలీసు అధికారులు వెళ్లి గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, చీటింగ్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. శిక్షించడం మాత్రమే లక్ష్యం కారాదని, మైనర్లలో నేర ప్రవృత్తిని తగ్గించడానికి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రకాశం జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారని చెప్పారు.

ఆడపిల్లలు, మరియు స్త్రీలకు సంబంధించిన సమస్యల పట్ల ప్రకాశం జిల్లా పోలీసులు, అత్యంత తొందరగా, చురుకుగా స్పందించి వారిని రక్షించిన సందర్భాలను ఎస్పీ సోదాహరణంగా వివరించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అమ్మకం ,రవాణా ,వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు స్థానిక పోలీస్‌లకు తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, టంగుటూరు ఎస్ఐ నాగమలేశ్వరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డీఎం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**



పొదిలి డిపో పరిధిలో బస్సులు తిరిగే విషయమై అవసరమగు సలహాలు, సూచనలను డిపో అభివృద్ధికి శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆర్టీసి డిఎం శంకరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని పొదిలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు అధిక సంఖ్యలో ప్రజలకు తెలియజేసి వారి సలహాలు, సూచనలు అందజేసి సమస్యల పరిష్కారానికి దోహదపడాలని ఆయన కోరారు.

# శ్రీ వాసవి అమ్మవారి ఆషాడ సారె మహోత్సవం

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 10)**



శ్రీ హరిహర క్షేత్రం లో ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారే మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు శిద్దా లక్ష్మి పద్మావతి, శిద్దా సుధావళి, శిద్దా కుటుంబ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ హరి హర క్షేత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆషాడమాసం పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకంబరీ అలంకరణ, గోరింటాకు పండుగ, లక్షమల్లెలార్చన, సారే మహోత్సవం జరుగునని ఆలయ ధర్మ కర్తలు లక్ష్మి పద్మావతి, శిద్దా సుధావళి, శిద్దా కుటుంబ సభ్యులు తెలిపారు. మహిళా భక్తులు, ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యూత్ సభ్యులు, వాసవి మహిళలు పాల్గొని "అమ్మవారి ఆశీస్సులు" పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని భక్తులను కోరుతున్నాట్లు ధర్మ కర్తలు తెలిపారు. అమ్మవారి శాకాంబరి అలంకరణకు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గోరింటాకు, మల్లెపూలు, సమర్పించే భక్తులు శుక్రవారం ఉదయం 6 గంటలకు దేవస్థానం అర్చకులు శ్రీ హరి వెంకట కుమార చార్యులు అందించాలని భక్తులకు సూచించారు.

# శ్రీ ప్రతిభ కళాశాలలో ఉపాధ్యాయ, తల్లిదండ్రుల ఆత్మీయ సదస్సు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

శ్రీ ప్రతిభ కళాశాలలో రెండవ మెగా ఉపాధ్యాయ తల్లిదండ్రుల ఆత్మీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ వారి సూచనల మేరకు ఈ నెల 10వ తేదీ పేర్నమిట్టలోని శ్రీ ప్రతిభ కళాశాల, శ్రీ గురుదత్త పాఠశాల ప్రాగణంలో ఉదయం 9.00గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు 2500 మంది విద్యార్థినీ, విద్యార్థులతో ఉపాధ్యాయ తల్లిదండ్రుల ఆత్మీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రభుత్వ వీక్షణాదారులతో పాటు ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం ముఖ్య అతిధిగా విచ్చేసి యువతీ, యువకుల మాదక ద్రవ్యాల నుండి ఏ రకంగా జాగ్రత్తగా వుండాలో ప్రసగించారు. 2024- 25 విద్యాసంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థినీ,విద్యార్థులకు ప్రసంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విశేషంగా పాల్గొని వారి పిల్లల పట్ల వారి ఆశయాలను చక్కగా వివరించారు. సంభందిత ఉపాధ్యాయులు వారి పిల్లల యొక్క విద్యాప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సంధ్బరంగా విద్యార్థులు తమ సృజనాత్మకతను తెలియజేయుచూ కవితలు, గీతాలు, చక్కని ప్రసంగాలు చేసి వారి తల్లిదండ్రులను అధ్యాపక బృందాన్ని ఆనందింపచేసినారు. తల్లిదండ్రులు కూడ విద్యార్థుల ఉత్తర ప్రత్యుత్తర కార్యక్రమములోని పాల్గొని ప్రసంశలు పొందారు. సభాప్రారంభము తొలుత శ్రీ ప్రతిభ కళాశాల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంతో విన్నూతనమైనది. ఉపాధ్యాయ మరియు తల్లిదండ్రుల మధ్య చక్కటి అవినాభావ సంబంధాన్ని ఏర్పరిచి విద్యార్థుల అభివృద్ధికి లోటుపాటల సవరణికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక్క విద్య ద్వారా మనిషి విజ్ఞానంతో పాటు, సమాజ గౌరవాన్ని ధనాన్ని పొంది తన కుటుంబ పరిస్థితులను ఎంతో ఉన్నతంగా మార్చుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడకము శారీరకంగా, మానసింగా తీవ్ర ప్రభావాలు చూపుతాయని వీటి యొక్క వినియోగము రవాణా వాడకము చట్టబద్ధంగా నేరమని ఒకసారి దీని బారిన పడితే జైలు శిక్ష తప్ప మరో మార్గం లేదని తెలిపారు. అదే విధంగా ఎన్‌డీపీఎస్ చట్టం (1985) గురించి వివరించారు. సదస్సులో వున్న విద్యార్థినీ, విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల విముక్తి కోసం ప్రతిజ్ఞ చేయించారు. పేర్నమిట్ట సచివాలయం శానిటరీ ఇన్స్పెక్టర్ దాసరి వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ రమాదేవి, పంచాయతీ డిపార్ట్మెంట్ విశ్రాంత ఉద్యోగి గుండె భూషణం, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ లీనా, సబ్‌ఇన్స్పెక్టర్ బి అశోక్ కుమార్, సిహెచ్ గీత, పి రవి ఆంజనేయులు, వారి సిబ్బంది, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆటల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లుతో పాటు శ్రీ ప్రతిభ, శ్రీగురుదత్త విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో జయప్రకాష్ నారాయణ్, శ్రీ గురుదత్త విద్యాసంస్థల ప్రిన్సిపాల్, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్ధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# కక్షిదారులకు తమ సమస్యలు తామే పరిష్కరించుకునే వినూత్న ప్రక్రియ మధ్యవర్తిత్వం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి,**
**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ భారతి**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

ఒక తటస్థ వ్యక్తి తన యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ, సంధాన నైపుణ్యాన్ని ఉపయోగించే నిర్మిత ప్రక్రియ, కక్ష దారులకు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే వినూత్న ప్రక్రియ మధ్యవర్తిత్వం అనేది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ భారతి అన్నారు. మధ్యవర్తిత్వం మీద కక్ష దారులకు, సామాన్య ప్రజనికి అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం నిర్వహించిన వన్ కే 1కేరన్ ను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు ఏర్పాటుచేసిన మీడియేషన్ టూ నేషన్ అనే స్టాల్ ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 59 మంది మీడియేటర్ల నియామకం జరిగిందని, వీరి ద్వారా వివిధ స్థాయిలో ఉన్న వ్యాజ్యాలు పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాలీ అనంతరం ఒంగోలు పట్టణంలోని చర్చి సెంటర్లో న్యాయవాదులచే మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు టి రాజ్యలక్ష్మి, ఏ పూర్ణిమ, పి లలిత, జి దీన, కే శైలజ, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్ హేమలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం, షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి భాస్కరరావు, ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు ఉడతా రవికుమార్, సిరిగిరి సరళ, దేవకుమారి, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువుకి సూర్య శ్రీ ట్రస్ట్ బాసట




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

ప్రకాశం జిల్లా వేమవరంకు చెందిన చాగంటి రమ్య చిన్న వయసులోనే అమ్మానాన్న కి కోల్పోయింది. తనకి ఇద్దరు అక్కలు వారిలో పెద్ద అక్కకి పూర్తిగా చూపు కనపడదు. రమ్య ప్రభుత్వ జడ్పీ స్కూల్లో చదువుకొని 600 కి 565 మార్కులు సాధించింది. తన దీన పరిస్థితి తెలుసుకున్న సూర్య శ్రీ ట్రస్ట్ ప్రవాస భారతీయుడు విజయ్ కుమార్ సహకారంతో నేడు ట్రస్టు కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్ సెక్రెటరీ సర్దార్ చేతుల మీదగా 50 వేల రూపాయల చెక్ అందజేశారు. భవిష్యత్తులో కూడా రమ్య చదువుకి అండగా ఉంటామని ట్రస్టు తెలిపింది. సాయం అందుకున్న రమ్య ట్రస్టు సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.

# విరగారెడ్డిపల్లి గ్రామంలో రీసర్వే గ్రామసభ



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 10)**

మండలంలోని విరగారెడ్డిపల్లి గ్రామంలో తహసీల్దార్ షేక్ నాగూర్ మీరా, ఇరాగరెడ్డి పల్లి గ్రామంలో రీ సర్వే గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, ఎంపీటీసీ, సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అలాగాయపాలెం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో స్కూల్లో పేరెంట్స్ డే





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 10)
మండలంలోని కరేడు పంచాయతీ అలాగాయపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు అలాగాయపాలెం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో స్కూల్లో పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పేరెంట్స్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరంట్ టీచర్ల సమావేశం




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 10)
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన మెగా పీటీఎం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పి సుజాత మండల విద్యాశాఖ అధికారులు రవిచంద్రబాబు, హరిబాబు పంచాయతీ సెక్రెటరీ నారాయణ, గ్రామ పెద్దలు మండవ ప్రసాదు, వైస్ సర్పంచ్ మండవ మురళీమోహన్, పూర్వ విద్యార్థులు, దాతలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమ పరిశీలనకి జిల్లా పరిశీలనాధికారిగా జిల్లా అధికారి వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 79 మంది తల్లిదండ్రులు మరియు 128 మంది విద్యార్థులు 12 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతికి సంబంధించి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చ జరిగింది. పాఠశాలలో ఫోటో బూత్ ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఫోటో బూత్‌లో ఫోటోలు దిగడం జరిగింది. వచ్చిన తల్లిదండ్రులు అందరూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసారు. ఈ సందర్భంగా తల్లి దండ్రుల చేత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు.

## చదువు ఉంటేనే సమాజంలో విలువ కౌన్సిలర్ నాలి




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 10)
చదువు ఉంటేనే సమాజంలో విలువ అని కౌన్సిలర్ నాలి కొండయ్యయాదవ్ అన్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల 10 వ వార్డు జవహర్ నగర్ కాలనీ నందు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా చేయనట్లుగా రాష్ట్ర స్థాయిలో దాదాపు రెండు కోట్ల మంది తో ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో మెగా పేరెంట్ మీటింగ్ 2.0 అద్భుతంగా జరుగుతుందని నాలి కొండయ్యయాదవ్ పేర్కొన్నారు.. ప్రభుత్వ పాఠశాల లో ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకునేలా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని ఆ క్రమంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన భోజన పథకం ద్వారా ప్రతీ రోజు విద్యార్థులు అందరికీ నాణ్యమైన సన్న బియ్యంతో చక్కటి భోజనం, ప్రతీ విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లో బాగంగా పుస్తకాలు, నోట్స్, రెండు జతల యూనిఫాం, బెల్టు, షూ అందిస్తున్నామని, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి, వారి తల్లుల కళ్ళల్లో కాంతులు వెదజల్లడానికి ఇంటిలో ఎంత మంది పిల్లలున్నా, వారు ఏ పాఠశాలలో చదువుతున్నా, ప్రతి విద్యార్థికి పదమూడు వేల రూపాయల చొప్పున తల్లికి వందనం అంటూ వారి ఖాతాలలో వేస్తున్నామని... కాబట్టి ఆ అవకాశం చక్కగా ఉపయోగించుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బడిలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటి దగ్గర తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అప్పుడే సత్ఫలితాలు వస్తాయని ఆ దిశగా ప్రతీ తల్లీ తండ్రి కూడా బాధ్యత వహించవలసిందిగా అందరినీ కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రమేష్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి సత్యనారాయణ పాఠశాల సిబ్బంది తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ షేక్ కాసింబి, ఉపాధ్యాయులు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్.ఈ.ఎం.జెడ్ స్థాపనకు కావలసిన భూమి కొనుగోలుకు ధర నిర్ధారణ

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 10)
అద్దంకి నియోజకవర్గంలో ఆర్.ఈ.ఎం.జెడ్ స్థాపనకు కావలసిన భూమి కొనుగోలుకు ఎకరాకు 18 లక్షలు దర నిర్ధారించినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో రైతులతో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. బల్లెకురవ, సంతమాగులూరు మండలాల్లో రెన్యువబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెన్యువల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు అద్దంకి నియోజకవర్గం లోని బల్లె కురువ మరియు సంతమాగులూరు మండలాల్లోని కుందూరు, మామిళ్ళపల్లి,మక్కిన వారి పాలెం, గుడిపాడు గ్రామాలలో మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు కావలసిన భూమిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆయన తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు 1800 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ భూమిని రైతుల వద్ద నుండి కొనేందుకుగాను రైతులు ఎకరాకి 20 లక్షలు చెల్లించాలని ప్రతిపాదనను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. రెన్యువల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు కావలసిన భూమిని ల్యాండ్ ఎక్విజేషన్ నిబంధన మేరకు మాత్రమే కొనుగోలు చేయుటకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ల్యాండ్ ఎక్విజేషన్ నిబంధన మేరకు రైతులు ప్రతిపాదించిన మొత్తం చెల్లించుటకు వీలు పడిన పరిస్థితిని ఆయన తెలిపారు. రెన్యుబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు వలన ఆ ప్రాంతమంతా పారిశ్రామిక క్యారిడారుగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ జోన్ ఆ ప్రాంతంలో స్థాపించడం వలన అక్కడ సుమారు 2500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాలను స్థానిక కుటుంబంలో అర్హత కలిగిన వారికి ముందుగా ఉద్యోగ అవకాశం కల్పిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇటువంటి ప్రాజెక్టులకు భూమి ఇవ్వని పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళే అవకాశం ఉందని ఆయన రైతులకు తెలిపారు. ఈ ప్రాజెక్టు వలన యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ వలన పరిసరాలకు ఎటువంటి ప్రమాదం ఉండదని, ప్రజలు నిస్సందేహంగా ఆ ప్రాంతంలో నివసించవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టును ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రైతులు భూములు ఇచ్చి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు భూమి ఇచ్చేందుకు ఎకరానికి ప్రతిపాదించిన మొత్తం 20 లక్షల కి బదులుగా ల్యాండ్ ఎక్విజిషన్ నిబంధన మేరకు ఎకరాకు 18 లక్షలు చెల్లించుటకు నిర్ధారించడమైనదని జిల్లా కలెక్టర్ రైతులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ధరకు రైతులందరూ అంగీకారం తెలియజేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ రైతులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, బల్లె కురవ మండల రెవెన్యూ అధికారి ఎం.రవినాయక్, సంతమాగులూరు మండల రెవెన్యూ అధికారి కె. రవిబాబు, రెన్యువబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివ శంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.30 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగానికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ని సస్పెండ్ చేయాలి

### బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించిన సుజన్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 10)
బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం కడకుదురు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నకిలీ మస్టర్ వేసి 30 లక్షలకు పైగా నిధులు స్వాహా చేసిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణను విచారణ చేసి, సస్పెండ్ చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ బాపట్ల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. గురువారం బాపట్ల జిల్లా మేదరమెట్ల గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుజన్ మాదిగ మాట్లాడుతూ, కడవకుదురు గ్రామంతో పాటుగా, చిన్నగంజాం మండలంలో అన్ని గ్రామాలలో, జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు , ఆ శాఖ సిబ్బందికి వరంగా మారిందన్నారు. గ్రామాలలో వేసవికాలంలో కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యంతో, గ్రామసభల ద్వారా పనులను గుర్తించి ఆ కూలీలకు పనులు కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని, దీన్ని ఆసరాగా చేసుకొని అడ్డదారులు వెతుకు కొని పనికి రాకపోయినప్పటి కూడా కొంతమంది బినామీ కూలీలను ఏర్పాటు చేసుకొని, వాళ్లు పని చేసినట్లుగానే వర్క్ ఐడి మస్టర్ వేసి వారి నుండి నిధులు దండుకోవటం పరిపాటిగా మారింది. చిన్నగంజాం మండలం కడవకుదురు ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ 30 లక్షలకు పైగా యదేచ్ఛగా నిధులు స్వాహా చేసినట్లుగా రికార్డులు చెబుతున్నాయన్నారు. ఒక్కొక్క కూలి మూడు నెలలు కాలంలోనే 50 వేల రూపాయలు పైగా పనిచేసినట్లు డ్రా చేసినట్లుగా వాటి వివరాలను కలెక్టర్ కు అందజేశారు. ప్రతిరోజు మస్టర్ను తనిఖీ చేయాల్సిన టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓ వాళ్లకు కూడా ముడుపులు చెల్లించినట్లు సుజన్ కలెక్టర్‌కు వివరించారు. స్థానిక గ్రామ అధికార పార్టీ నేత అండతోనే ఈ నిధులు దుర్వినియోగం జరిగాయని, పనికి పోకుండానే వీరు ఎంచుకున్న బినామీ కూలీలు పని చేసినట్లుగా రికార్డులు తయారుచేసి నిధులు స్వాహా చేయటంపై కడవకుదురు గ్రామంతో పాటుగా, చిన్నగంజాం మండలంలోని అన్ని గ్రామాలలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి పనులు చేయకుండానే నిధులు స్వాహా చేసిన వారి నుండి, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద దిగమింగిన నిధులను రికవరీ చేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారులి లిఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, ఎమ్మెస్పీఎస్ నాయకులు విజయ్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారవీడు హైస్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

### అలరించిన విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 10)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం కనకదుర్గ అధ్యక్షత వహించన ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తాహశీల్దార్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతంగా చదవాలని, వారి తల్లిదండ్రులు వారి విద్యాభ్యాసం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇండ్లలో అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా చక్కగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంఈఓలు పి శ్రీనివాసులు, సిహెచ్‌వి సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, చదువులతో పాటు క్రీడలలో రాణిస్తూ పాఠశాలకు మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం కనకదుర్గ మాట్లాడుతూ పాఠశాల అన్ని విధాల అభివృద్ధి చెందడానికి విద్యార్థుల బావి భవిష్యత్తుకు మంచి మార్కుల సాధనకు విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని, విద్యార్థిని విద్యార్థులు చక్కగా పాఠశాలకు హాజరయ్యాలా క్రమశిక్షణతో పాటు బాగా చదివేల తమతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మార్గనిర్దేశం చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరపున మాట్లాడిన పాఠశాల పూర్వ విద్యార్థి వి.సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో రాణించాలని, ఉన్నత చదువులతో పాటు శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలుపుతూ 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలకు 50 వేల రూపాయల క్రీడా సామాగ్రిని ఇస్తామని హామీ ఇచ్చారు. గొట్టం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటు చేయబడిందని రానున్న ఐదు సంవత్సరాలలో పాఠశాలను ఉన్నతంగా తీర్చి దిద్దడానికి అవకాశం కలిగిందని తెలిపారు. గంజాయి, సారాయి లాంటి మత్తు పదార్థాలతో పాటుగా ఇబ్బందికరమైన సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు గేయ రూపంలో ఆలపించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన కోలాటం మరియు జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల అభివృద్ధిని గతం నుండి ఇప్పటి వరకు ఉన్న ఉన్నత స్థితిని స్టాఫ్ సెక్రటరీ గౌతం బాబు తెలిపారు. టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి పాఠశాలకు మైక్ సిస్టం ప్రధానం చేశారని ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం దోహదపడాలని కోరుతూ విద్యార్థిని, విద్యార్థులకు మొక్కల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జి.శివ శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బి. నాగమణి శివయ్య, ఎంపీటీసీ వేణుగోపాల్ రెడ్డి, నాయకులు జె.కోటేశ్వరరావు జి.వెంకటరెడ్డి, వెన్న వెంకటసుబ్బారెడ్డి, జి.రామకృష్ణారెడ్డి, వాయిరి యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 10)
టిఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యా శాఖ షెడ్యూల్ ప్రకారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ జూలై 10న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమము ఉదయం 8 గంటల నుండి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థుల విద్యా అభివృద్ధి, ప్రగతి పై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 514 మంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మెడికల్ డిపార్ట్మెంట్ అధికారి సుధాకర్ గారు తమ అమూల్యమైన సందేశం ద్వారా తల్లిదండ్రులను మరియు విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. అతిథులుగా సోషల్ వెల్ఫేర్ వారైన రమేష్ గారు, చెన్నలత గారు, విజయలక్ష్మి, పాల్గొనగా, సందాని సైకిల్ షాప్ యజమాని చందాని, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా పేరెంట్స్‌కు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయడమైంది. సమావేశాన్ని ముగిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ షేక్ నాగూర్ వలి గారు, గురు పౌర్ణమి రోజు ఈ మెగా పేరెంట్ మీటింగ్ ఏర్పాటు చేయడం కళాశాల నందు తల్లిదండ్రులకు విద్యార్థులచే పాదాభివందనం చేయించడం చాలా సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు, అతిథులకు,విద్యార్థులకు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఆత్మీయ సమావేశం అద్భుతం విలీనపుటంచులో వీఆర్ పురం పాఠశాల




**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 10)**
మండలంలోని వీర రామాపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అద్భుతంగా జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉప్పుటూరి శివయ్య అధ్యక్షత వహించారు. పాఠశాల ఉపాధ్యాయిని మాల కొండమ్మ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి ఆశాకిరణాలని వీరిలో కొందరు ఉన్నత చదువులు చదివి తమ కుటుంబం తోపాటు సమాజానికి తోడ్పాటు నందిస్తారన్నారు. అటువంటి వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేయటం మన బాధ్యత అని అన్నారు. పిల్లలను మేము ఇక్కడ చదివిస్తామని ఇంటికి వచ్చిన తరువాత మీరుకూడా వారిపై శ్రద్ధపెట్టి హోమ్ వర్క్ చేయించటం చదివించడం చేయించాలన్నారు. విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నాణ్యమైన విద్యను అందించడం మా గురుతర బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో కొండేపోగు రాబర్ట్(రోబో) మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థిని విద్యార్థుల కోసం అన్ని విధాల అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం పదహారు వేల పైచిలుకు పోస్టుల తో మెగా డీఎస్సీ వేశారని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ “తల్లికి వందనం” 13 వేల రూపాయల చొప్పున అందించారని తెలిపారు. పిల్లలకు పాఠ్య పుస్తకాల తోపాటు మంచి యూనిఫాం బెల్ట్ షూస్ ఇస్తున్నారని మధ్యాహ్నం మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని అన్నారు. కాలం చదువుకునే రోజుల నుండి చదువు “కొనే” రోజులకు మారిందని ప్రభుత్వం ఇచ్చే రాయితీలను తీసుకొని ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చేర్పించటం బాధాకరమని తెలిపారు. పోస్టులు రాని వారు ప్రైవేట్ పాఠశాలలో బోధి స్తారని సెలెక్ట్ అయిన వారే ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్థారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం హనుమంతుని పాడు మండలంలో చాలా పాఠశాలలను విలీనం చేశారని మన గ్రామంలో కూడా విద్యార్థులు తగ్గటంతో ఏకోపాధ్యాయ పాఠశాలగా మార్చారని ఇక్కడ ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బదిలీ పై వెళ్లారని ఒక్క టీచర్ ఐదు తరగతులు బోధించటం కష్టసాధ్యమని అవసరానికి అనుగుణంగా సెలవు కూడా దొరకదని ఎవరు మన గ్రామంలోని పాఠశాలకు రావటానికి ఇష్టంలేక కోరుకోని సంగతి మనందరికీ తెలిసిందే నన్నారు. కొత్తగా డీఎస్సీ రాసిన ఉపాధ్యాయులు రాకపోతే మన పాఠశాలను వేరే గ్రామంలో విలీనం చేసే ప్రమాదం పొంచి ఉందని ఈ దుస్థితికి మనమే కారణ మన్నారు. చాలా మంది ఒకరిని చూసి మరొకరు ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారని మన అబ్బాయి అమ్మాయి ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే మనకు నాముషి గా అను కోవద్దని చాలా మంది ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివింది మరచి పోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలచే మొక్కలు నటించారు. ఈ సమావేశానికి మాజీ సర్పంచ్ కనమార్లపూడి వెంకట నారాయణ టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుటూరి శ్రీనివాసులు ఫీల్డ్ అసిస్టెంట్ మాదాల మల్లికార్జున జనసేన అధ్యక్షుడు ఆలా వీరాంజీ నేయులు (బుజ్జి) అంగన్వాడీ టీచర్ ధనంకుల కాశీ రత్నమ్మ శ్యామల సూర్య నారాయణ తుంబీటి తిరుపతయ్య బండారు జయ రాములు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆల్ఫా హైస్కూల్‌లో అట్టహాసంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**
స్థానిక ఆల్ఫా హైస్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ అధ్యక్షతన తల్లిదండ్రులను గౌరవంగా సన్మానించారు. ముందుగా సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రెస్సీ కిల్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. తల్లిదండ్రులను పాఠశాలకు సలహాలు ఇచ్చేలాగా అవకాశం రావడం ఆనందంగా ఉందని తెలియజేసారు. విద్యార్థులకు పేరెంట్స్‌కి స్వీట్స్ పంచిపెట్టి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహాయ సహకారలు అందించిన మండల విద్యా శాఖధికారికి యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, సీనియర్ స్టాఫ్ కెల్లంపల్లి నజీర్, కోటరెడ్డి, ఏడుకొండలు, శశికళ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లవరంలో చెత్తబుట్టల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**
మండలంలోని మల్లవరం సచివాలయ పరిధిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు క్లాప్ మిత్రల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ గురించి అవగాహన, ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి రోడ్లపై చెత్త వేయకుండా ఇంట్లోని చెత్తను బుట్టలో వేసి పారిశుధ్య కార్మికుల ద్వారా చెత్త రిక్షాలో వేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ గ్రామస్తులకు తెలియచేశారు. అనంతరం చెత్త సేకరించుటకు ప్రతి ఇంటికి చెత్తబుట్టలను మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## భీమవరం జడ్పీహెచ్ స్కూల్లో ఘనంగా మెగా పేటీఎం 2.0

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 10)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పిటీఎం కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ భీమవరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రావినూతల రజిని కుమార్, వైస్ చైర్మన్ కేశవరపు మంజుల గౌరవ అతిథులుగా చలపతి , వెంకట్రామరాజు, రవి, కోటిరెడ్డి, విజయలక్ష్మి, పరిశీలకులు రసూల్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క విద్యా సంబంధమైన భద్రతాపరమైన ఆరోగ్యపరమైన అంశాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులు మరియుఉపాధ్యాయులు చర్చించడం జరిగింది. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన ఎస్సే రైటింగ్ చిత్రలేఖనం వకృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు ఉల్లాసవంతంగా తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీలలో గెలిచిన తల్లిదండ్రులకు కూడా బహుమతులను అందజేసారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్‌లు, పౌష్టికాహార విలువలతో కూడిన ఎండి ఎంను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకొని చక్కని క్రమశిక్షణతో చదివి అభివృద్ధి చెంది పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి రాష్ట్రానికి ,దేశ అభివృద్ధి లో మీ పాత్ర నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరామయ్య, అంకయ్య, మస్తాన్ వలి, హేమలత మేడం ,చిట్టిబాబు, సుబ్బారావు సిబ్బంది హనుమంతరావు ,బుజ్జయ్య పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.నా





## వీడిఏ పాయింట్ల ఆధారంగా రోజువారి వేతనం పెంపు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 10)**
ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్ ల రోజువారి వేతనమును వీ.డి.ఏ పాయింట్ల ఆధారంగా పెంచినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. వినియోగదారుల ధరల సూచిక సంఖ్య పెరుగుదల మేరకు 2025 - 26 సంవత్సరానికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ ల రోజువారి వేతనాలను సవరించినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అత్యంత నైపుణ్యం గల వారికి రోజువారి వేతనం గత సంవత్సరం 900 రూపాయలు చెల్లిస్తుండగా ఆ వేతనాన్ని 2025 - 26 సంవత్సరంకు వి.డి.ఏ పాయింట్ల ఆధారంగా 937 రూపాయలు గా నిర్ధారించడమైనదని ఆయన తెలిపారు. నైపుణ్యం గల వారికి 850 నుంచి 885 రూపాయలకు, సెమీ స్కిల్డ్ వారికి 750 నుంచి 781 రూపాయలకు, నైపుణ్యం లేని ఎన్.ఎం.ఆర్ లకు 650 నుంచి 677 రూపాయలకు రోజువారి వేతనములను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ పెరిగిన రోజు వారి వేతనాలు తేది.1-4- 2025 నుండి 31.3.2026 వరకు వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ కాలేజీలో అంగరంగ వైభవంగా మెగా పేరెంట్స్ మీట్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**
గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒంగోలు నారాయణ కాలేజీ మూడు క్యాంపస్‌లలో గురువారం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పేరెంట్స్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహిళా ఎస్సై సువర్ణ, సీసీఎస్ ఎస్సై వెంకటేశ్వర్లు విద్యార్థులకు మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్స్ తో ముఖాముఖిగా మాట్లాడుతూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దాని అమలుకు చేయాల్సిన పరిస్థితిని సమీక్షించారు. 2025 మార్చిలో జరిగిన ఇంటర్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకి మెమెంటోలు బహూకరించారు. కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల ప్రకాశం జిల్లా డీన్ మధుసూదన్ రెడ్డి, ఏ.జి. ఎం. మురళి, ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సుజాత, లెక్చరర్స్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల సతీమణి కందుల వసంత లక్ష్మి




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**
పట్టణంలోని దర్శి రోడ్డులో గల షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు షిరిడి సాయి బాబా కమిటీ అధ్యక్షులు కలువా సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, శివాలయం ప్రతిపాదిత చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, గొంట్ల రవి, ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించారు.

## రామచంద్రయాదవ్‌కు ధన్యవాదాలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 10)**



గత నెల 29వ తేదీన కరేడు గ్రామ రైతులపై పెట్టిన అక్రమ కేసులపై రామచంద్ర యాదవ్ హైకోర్టు నందు న్యాయపోరాటం చేయగా రైతులను ఎవరిని అరెస్టు చేయవద్దు అని స్టే తీసుకువచ్చిన రామచంద్ర యాదవ్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో రామచంద్ర యాదవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో పూర్తిగా కేసు లేకుండా చేసే విధంగా హైకోర్టులో న్యాయపోరాటం చేయబోతున్నారని శ్రీనివాసులు తెలిపారు.

## ఈ పంట నమోదు పై రెవెన్యూ, రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 10)

మండలంలో ఖరీఫ్ 2025 సీజన్ లో పంట నమోదుకు సంబంధించిన మార్గదర్శకాలపై హనుమంతునిపాడు మండల తహసిల్దార్, వ్యవసాయ అధికారి అధ్యక్షతన గ్రామ రెవెన్యూ, రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగుల్ మీరా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు చేయుచున్న మరియు సాగులో లేని అన్ని రకాల వ్యవసాయ భూములను సందర్శించి వాటి యొక్క వివరాలను ఈ పంట నందు నమోదు చేయాలని తెలిపారు. ఈ-పంట నమోదుపై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించి ఎటువంటి తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని సూచించారు. అలాగే మండలంలోని ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు కార్డులను త్వరితగతిన మంజూరు చేయాలని రెవెన్యూ, రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియలో జియో ఫెన్సింగ్ ఉండటం వలన పంటల యొక్క ఫోటోలను అత్యంత కచ్చితత్వంతో నమోదు చేయాలన్నారు. అలాగే ఇన్సూరెన్స్ వర్తించే పంటలకు నీటి సదుపాయ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. సాగులో ఉన్న అన్ని బహు వార్షిక పంటలను తప్పక నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వేపై శిక్షణ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 10)

మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వే ఆదేశాల మేరకు సర్వే చేసిన ప్రతి భూకమతాల ఫోటో తప్పనిసరిగా చేయాలన్నారు. సాగులో ఉన్న ప్రతి పంటను 100% పంట నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కలిసి ఈ పంటను 100% పూర్తి చేయాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా వేసిన పంటను మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు. ఈ పంటను అనుసరించి క్రాప్ ఇన్సూరెన్స్ వస్తుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు వారు మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో మరియు డౌన్లోడ్ అయినా ప్రతి భూకమతాలను జియో ఫెన్సింగ్ తో ఫీల్డ్ సర్వే చేసి ఫోటో తీయాలన్నారు. ఈ పంట ఖరీఫ్ 2025లో 16 స్టెప్స్ ద్వారా డిజిటల్ క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియ పూర్తవుతుందని దాని యొక్క వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పేరెంట్ మీటింగ్ అద్భుతం

### మార్కాపురం ఎమ్మెల్యే, పాఠశాల పూర్వ విద్యార్థి కందుల నారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 10)

చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా చేయనట్లుగా రాష్ట్ర స్థాయిలో దాదాపు రెండు కోట్ల మందితో ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో మెగా పేరెంట్ మీటింగ్ 2.0 అద్భుతంగా జరుగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే, పాఠశాల పూర్వ విద్యార్థి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ 2.0 కార్యక్రమానికి మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రభుత్వం ఒక పక్క అభివృద్ధిని, మరో పక్క అనేక సంక్షేమ పథకాలతో సామాజిక వికాసాన్ని అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటున్నదన్నారు. అదే సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నదని, ఆ క్రమంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన రథకం ద్వారా ప్రతీ రోజు విద్యార్థులు అందరికీ నాణ్యమైన సన్న బియ్యంతో చక్కటి భోజనం, ప్రతీ విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్‌లో భాగంగా పుస్తకాలు, నోట్స్, రెండు జతల యూనిఫాం, బెల్టు, షూ అందిస్తున్నామని, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి, వారి తల్లుల కళ్ళల్లో కాంతులు వెదజల్లడానికి ఇంటిలో ఎంత మంది పిల్లలున్నా, వారు ఏ పాఠశాలలో చదువుతున్నా, ప్రతీ విద్యార్థికి పదమూడు వేల రూపాయల చొప్పున తల్లికి వందనం అంటూ వారి ఖాతాలలో వేస్తున్నామని... కాబట్టి ఆ అవకాశం చక్కగా ఉపయోగించుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బడిలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటి దగ్గర తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. అప్పుడే సత్ఫలితాలు వస్తాయని, ఆ దిశగా ప్రతీ తల్లీ తండ్రి కూడా బాధ్యత వహించాలని అందరినీ కోరుతున్నట్లు తెలిపారు. అన్నింటా ఉత్తమ ప్రతిభ కనపరిచిన పాఠశాలకు లక్ష రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. మరో ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అమ్మంటే రెండు అక్షరాలు కాదని... మన జీవితం అని ఆమెను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఎటువంటి వారినైనా గౌరవనీయమైన స్థానంలో కూర్చోబెట్టేది చదువేనని అటువంటి చదువును ఏ ఒక్క విద్యార్థి నిర్లక్ష్యం చేయకూడదని, స్కూల్ నుంచి పిల్లలు ఇంటికి వచ్చాక చదువు పై వారి తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని, అలా నెలకు ఒక్కసారి అయినా వారి తరగతి ఉపాధ్యాయులతో పిల్లల సాధకబాధకాలు చర్చిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని అందుకే ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కన్న తల్లి లాంటి పర్యావరణాన్ని రక్షించే విదంగా ప్రతీ ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని కోరారు. బాలుర ఉన్నత పాఠశాలకు 1200 మొక్కలు కేటాయించామని వెల్లడించారు. అనంతరం తల్లిదండ్రులకు జరిగిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్‌మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జునరావు. కౌన్సిలర్ కశెట్టి నగేష్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఏడుకొండలు, మార్కాపురం మండల విద్యా శాఖాధికారులు రామదాస్ నాయక్, శార్వాణి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వై సైమన్, జి యల్ రమేష్, వీరారెడ్డి, డోలా శ్యామల, దామోదరరెడ్డి, ఆంజనేయులు, వినోద్ కుమార్, విశ్వేశ్వరరావు, కొండయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శివాలయంలో ఘనంగా గురుపౌర్ణమి, వ్యాస పౌర్ణమి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 10)

యర్రగొండపాలెం శివాలయంలో ఎర్రగొండపాలెం బ్రాహ్మణ సేవా సంఘం ,శివాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా ఆలయంలో గల అదిశంకర స్వాముల వారికి అభిషేకం,అష్టోత్తర పూజ కార్యక్రమాలు అర్చకులు రెంటచింతల శ్రీరామ చంద్రమూర్తి,పసుమాముల మృత్యుంజయ శాస్త్రి,కాసులనాటి సత్యనారాయణ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గురుపౌర్ణమి పర్వదిన సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ,జ్ఞాన సరస్వతి అన్నమరాజు మురళి గారికి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు,శివాలయం ఆలయ కమిటీ సభ్యులు సంయుక్తంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవి,విశ్రాంత అధ్యాపకులు దేవులపల్లి విశ్వనాథం మాట్లాడుతూ అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించి మన జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దే గురువును గౌరవించడం,పూజించడం మంచి సాంప్రదాయమన్నారు. ప్రాచీన కాలం నుండి గురుపరంపర కొనసాగుతూ సమాజం శాంతి, సౌఖ్యాలతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ల్ తాళ్లపల్లి ప్రసాద్,తాళ్లపల్లి శ్రీనివాసులు, వి.ఆర్.ఓ గోపాలుని ప్రసాద్, కాసులనాటి అమరేశ్వర ప్రసాద్, కౌతా ఆంజనేయ శర్మ, గోపాలుని చిన్న చెన్న కేశవరావు, నానా నాగేశ్వరరావు, తోటపల్లి సత్యనారాయణ, చక్కిలం నాగరాజు, తాళ్లపల్లి కళ్యాణ్, గోపాలుని కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గురు పౌర్ణమి పర్వదిన వేడుకలు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)

గురు పౌర్ణమి పర్వదిన వేడుకలను ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలు సాయిబాబా మందిరాలు భక్త జనసంద్రంగా మారాయి. ఆయా దేవస్థాన నిర్వాహకులు మందిరాలను వివిధ రకాల పుష్పమాలలతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో భాగంగా నగరంలోని లాయరు పేట సాయిబాబా, సంతపేట సాయిబాబా మందిరానికి వేకువ జాము నుండే వేలాదిగా భక్తులు చేరుకుని సాయిబాబా దర్శన భాగ్యాన్ని పొంది దునిలో ద్రవ్యాలను సమర్పించారు. అలాగే సన్నిధిలో ఆశీ నులై గురు చరిత్ర పారాయణాన్ని ఆచరించారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు మందిర నిర్వాహకులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

# విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు

**విద్యావంతులైన యువతతోనే దేశ పురోగతి సాధ్యం**
**కూటమి పాలనలో మాధకద్రవ్యాల పై ఉక్కుపాదం**
**జీవితంలో ఓటమి, విజయానికి తొలిమెట్టు**
**తల్లిదండ్రులు తమ పిల్లల పై దృష్టి సారించాలి**
**ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ**
**కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల**



**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 10)**
కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ డే సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన "మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్" లో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్ ,టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయటం విద్యావ్యవస్థలో ఒక మార్పుకు మొదటి అడుగు అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టటం జరిగిందన్నారు. నారా లోకేష్ చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, విద్యామిత్ర కిట్లు అందచేస్తున్నారని, ప్రతీ పేద కుటుంబంలో ప్రతీ పేద విద్యార్థి చదువుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం ద్వారా వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయటం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశలోనే ఒక సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, ఏమి చేస్తున్నారో దృష్టి సారించాలని, విద్యార్థుల సామర్థ్యం గుర్తించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు సమాజంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలో ఎదురయ్యే ఓటమి, విజయానికి తొలిమెట్టు అని, విద్యావంతులైన నేటి యువశక్తి ద్వారానే దేశ పురోగతి సాధ్యమన్నారు.. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్, ప్రధాన ఉపాధ్యాయుడు సత్తార్, ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి, కొండారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, ఎంపీపీ తులషమ్మ, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ కేతం శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు మాధవ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.






# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరాల్లో చీఫ్ విప్ జీవీ పూజలు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 10)**
గురువారం పవిత్ర గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని పలు సాయిబాబా మందిరాల్లో మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోసుబొమ్మ సెంటర్, నరసరావుపేట రోడ్డులోని ఆలయాల్లో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఈ సందర్భం గా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదపారాయణలు, ఆశీర్వచ నాలు అందించారు., భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ మహోత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గురుపౌర్ణమి సందర్భంగా గురువులకు, ఆధ్యాత్మిక మార్గదర్శకులకు భక్తులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు "గురువారమే గురుపౌర్ణమి రావడం శుభసంకేతం అన్నారు. ఈ పవిత్రదినాన సాయిబాబా ఆశీస్సులు తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతానం చదువుల్లో రాణించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, సమయానికి వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు, ఆదాయం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. వినుకొండ ప్రాంతం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నా రు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు సాయిబాబా దర్శనం కోసం ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెప్పలి యల్లయ్యకు సన్మానం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 10)**
గురుపౌర్ణిమ పురస్కరించుకొని మార్కాపురం అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో ఎంతో మంది యువకులకు ఎలక్ట్రిషన్ ప్లంబింగ్ వర్క్‌లో విద్య నేర్పినటువంటి చెప్పలి ఎల్లయ్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, బిజెపి సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, రాజా శ్రీకాంత్, గోళ్ళ సతీష్, అల్లేకుల సుబ్బారావు, సురేష్, శేషిరెడ్డి, వెంకటేశ్వర్లు, దండబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.



# పేరెంట్, టీచర్ సమావేశంలో ఆకుపాటి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 10)**
తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, విరాట్ నగర్ మండల ప్రాధమిక పాఠశాల, అంకాలమ్మ వీధి మండల ప్రాథమిక పాఠశాలల నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి





వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యయుని, ఉపాధ్యయులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**
ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఇందిరా కాలనీ, పులివెంకటరెడ్డి కాలనీలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందిరా కాలనీ, పులి వెంకటరెడ్డి కాలనీ వద్ద లోఓల్టేజీ సమస్య ఉందని తెలియగా కొత్త ట్రాన్స్ఫర్మర్ 63కేవీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేసి అక్కడ లోఓల్టేజీ సమస్య తీరిందా లేదా అని ప్రత్యక్ష్యంగా నిర్ధారణ చేసుకున్నారు. అక్కడ ప్రజా అభిప్రాయసేకరణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యం హరిబాబు, డిప్యూటి ఏగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోటా శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యం యన్ వి రవి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 10)**
యర్రగొండపాలెం ఎంపీడీవో బి శ్రీనివాసరావుకు మండల ప్రజానీకం అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమయంలో ఏ ఒక్కరిని ఆదరించని ప్రస్తుత పరిస్థితులలో ముగ్గురు చిన్నారులను దత్తత తీసుకొని వారి విద్యకయ్యే ఖర్చుతో పాటు వారి బాగోగులను సైతం తాను తీసుకుంటానంటూ బహిరంగంగా తెలియజేసిన ఎర్రగొండపాలెం ఎంపీడీవో శ్రీనివాసరావును ప్రజలతో పాటు స్థానిక అధికారులు, నాయకులు సైతం ప్రసంశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బిఫోర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు అనాథలైన చిన్నారులను తాను దత్తత తీసుకుంటున్నానని వారు చదివినంత కాలం వారి బాగావులను తాను స్వయంగా తీసుకుంటానంటూ బహిరంగంగా ఎంపీడీవో తెలిపారు. భవిష్యత్తుల వారు ఎంత ఉన్నత విద్యలు చేపట్టిన వారి కయ్య ఖర్చు మొత్తం తానే బరాయిస్తానంటూ ఆయన తెలియజేయడంతో ప్రతి ఒక్కరు ఆయనను అభినందించారు. గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఘటన జరిగింది. అనంతరం ఆయన వారి విద్య కయ్యే ఖర్చుతో పాటు వారి భాగోగులను సైతం ప్రత్యక్షంగా స్వీకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మంజునాథరెడ్డి, ఎంఈఓ పి ఆంజనేయులుతో పాటు స్థానిక అధికారులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో పూజలు





**(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 10)**

గురుపౌర్ణమి సందర్భంగా కొండపిలోని సాయిబాబా గుడిలో వేకువజాము నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు భారీ సంఖ్యలో బాబా ని దర్శించుకుంటున్నారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు ఐదు వేల మంది భక్తులు వచ్చి స్వామివారి దర్శించుకున్నారని తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు.

# జీవీఎస్ఎం ప్రభుత్వ హైస్కూల్లో ఘనంగా మెగా పేటియం 2.0





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 10)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ హైస్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పేటీఎం ను ప్రధానోపాధ్యాయులు పి. వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు.. ముగ్గుల పోటీ మరియు టగ్ ఫర్ నిర్వహించారు. చైర్మన్ ఉమామహేశ్వరి, ప్రెసిడెంట్ దాతలు, పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు పి వెంకటరత్నం వార్షిక నివేదికను సమర్పించారు. పాఠశాల ప్రగతిని వివరించారు.

అనంతరం పంచాయతీ సర్పంచ్, దాతలు ప్రసంగించారు. తల్లిదండ్రులకు పెట్టిన పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. దాతలు తమ ప్రసంగంలో పాఠశాల అభివృద్ధికి సహాయపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం నాగలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ వీరయ్య, దాతలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ డే





**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 10)**

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆట పాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు పాఠశాల సమగ్ర స్వరూపాన్ని ప్రగతి పత్రాల ద్వారా తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులు తల్లులకు పాదాభివందనం చేస్తూ

# గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

## నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## కందుకూరు సాయిబాబా గుడిలో ఘనంగా జరిగిన వేడుకలు













**(షణ్ముఖ వెలుగు, రికందుకూరు, జులై 10)**

గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని కోవూరు రోడ్డులో గల శ్రీ సాయిబాబా గుడిలో జరిగిన ప్రత్యేక పూజలలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే గారు ఆలయ కమిటీ సభ్యులతో శ్రీ సాయిబాబా గుడి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. పూజల అనంతరం వేద పండితుల చేత తీర్థ ప్రసాదాలు అందించబడ్డాయి. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు..

# ఇంటింటికి ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ

## సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 10)**

అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు మండలం పాలూరు దొండపాడు గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఉదయం సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రాష్ట్రంలో మరియు కందుకూరు నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో చదువుకునే బిడ్డకు 13 వేల రూపాయలు జమ చేశామని, ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశామని ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, సూరె వినోద్ కుమార్ రెడ్డి, కంద్రా మాల్యాద్రి, తల్లపనేని రవీంద్ర, బుస్సారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆళ్ల హరికృష్ణ రెడ్డి, రామాల శ్రీనివాసులురెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అంగరంగ వైభంగా గురుపౌర్ణమి వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ దంపతులు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**

గురుపౌర్ణమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా దర్శి రోడ్డులో షిరిడీ సాయిబాబ మందిరంలో భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. షిరిడి సాయిబాబా ఆలయానికి ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. దీంతో ఆయా ఆలయాలు సాయి నామ స్మరణతో మార్మోగాయి. దర్శి రోడ్‌లోని షిరిడి సాయిబాబా ఆలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం సాయి బాబా పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలో వచ్చిన బాబాకు మహిళలు కొబ్బరికాయలు కొట్టి, హారతులు పట్టారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న కోలాట ప్రదర్శన కార్యక్రమం ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా సాగింది. కోలాటం ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# పలు పాఠశాలల్లో తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**

పొదిలి పెద్ద బస్టాండ్ సమీపంలోని బాలికల ఉన్నత పాఠశాల, విశ్వనాథపురంలోని బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల నందు జరిగిన తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం పీటీఎం 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ గతంలో ఏ ప్రభుత్వం చూపలేదన్నారు. విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా చర్యలు చేపట్టారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు చేకూరుతున్న లబ్ధిని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, శివాలయం ప్రతిపాదిత చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు సోమిశెట్టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు కందుల వసంత లక్ష్మికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.











# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న నారా లోకేష్

## ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుమార్






**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 10)**

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయాలు వలన ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. ఏపీ ప్రభుత్వం మెగా పేరెంట్స్ డే 2.0 లో నిర్వహణలో భాగంగా మాచర్లలోని ఎంపీపీ పాఠశాలలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సన్న బియ్యంతో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అమలు,పుస్తకాలపైన స్వాతంత్ర సమరయోధులు ఫోటోలు ముద్రించటం వలన విద్యార్థులు ఆదర్శవంతంగా జీవిస్తారని నారా లోకేష్ ఎన్నో సమావేశాలలో మాట్లాడిన విషయం గుర్తు చేశారు,చదువుతున్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం ఇవ్వడం వలన తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గి, విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లేకుండా ఉంటుందని కొనియాడారు. జగన్ ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి వేసి, ఇంకొకరిని అన్యాయం చేయటం చాలా దారుణం, ఇంకా జగనన్న గోరు ముద్ద, పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు వేసి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఈ మెగా పేరెంట్స్ 2.0 ద్వారా విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు చర్చల ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దిగపు వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వంకాయలపాటి మహేష్, హనుమంతు, సంసోను, బాబు, ఉపాధ్యాయులు రమాదేవి, శ్రీలత, రెహమాన్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు,

# అన్నదానాన్ని ప్రారంభించిన పొదిలి ప్రతిపాదిత ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా,

## తెలుగు యువత రాష్ట్రకార్యదర్శి కామసాని రామిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**

గురుపౌర్ణమి సందర్భంగా దర్శి రోడ్డులోని షిరిడీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని పొదిలి ఏఎంసి ప్రతిపాదిత చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డిలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిరువురిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు కలువా సత్యనారాయణ, కమిటీ సభ్యులు సోమిశెట్టి చిరంజీవి, లక్ష్మీనారాయణ, మాజీ వార్డు మెంబర్ షేక్ మస్తాన్ వలి, ఇతర నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# నూతన కమిషనర్‌కు అభినందనలు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 10)**

కనిగిరి నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పిల్లి కృష్ణ మోహన్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పురపాలక సంఘం కౌన్సిల్ సిబ్బంది పుష్పగుత్యం అందజేసి మర్యాద పూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం చేశారు. అనంతరం కనిగిరి మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపల్ కమీషనర్ గా పిల్లి కృష్ణమోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం ఈయన అమరావతిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై కనిగిరికి వచ్చారు. కనిగిరి మున్సిపాలిటీని పాలన పారదర్శకంగా సాగాలని ప్రజలు సమస్యలకు అత్యధిక ప్రధాన్యత నిచ్చి వాటి పరిస్కారానికి కృషి చేయాలని కమిషనర్ కు చైర్మన్ చూచించ్చారు. అనంతరం పట్టణ ప్రముఖులు నూతన కమీషనర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమీషనర్ పిల్లి కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కనిగిరి పురపాలక సంఘంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# గుంటూరు రేంజ్ ఐజీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 10)**

గురువారం కనిగిరికి విచ్చేసిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కాసేపు శాంతిభద్రతలకు సంబంధించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు హనుమంతునిపాడు మండల టీడీపీ నాయకుడు గాయం తిరుపతిరెడ్డి ఉన్నారు.

# ఘనంగా వెన్నా శివకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 10)**



హైదరాబాదు కూకట్ పల్లి లో వైసీపీ ప్రకాశం జిల్లా విభాగం కార్యాలయంలో ప్రకాశం జిల్లా విభాగం అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వెన్నా శివకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకులు అల్లు సదాశివా రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం ఐటీ విభాగం అధ్యక్షులు దుద్దాల రామకృష్ణారెడ్డి ఏర్వ శివా రామకృష్ణా రెడ్డి మూల హర్ష వర్ధన్ రెడ్డి కొల్లి నాగేశ్వర రెడ్డి ఏర్వ విష్ణు వర్ధన్‌రెడ్డి, చెట్టే అమర్నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనంతో ప్రతి తల్లి సంతోషం



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 10)**

కందుకూరు 22వ వార్డు సుల్తాన్ మొహిద్దిన్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది.పసిపిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన మంచి యూనిఫారం మరియు పుస్తకాలు షూస్ బెల్ట్ అన్ని యూనిఫామ్ చాలా బాగున్నాయి అని.ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అందించిన తల్లికి వందనం ప్రతి ఒక్కరికి అందిందని తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ వహాబ్, ఉపాధ్యాయురాలు కే సుజాత పాల్గొన్నారు.

# 25వ డివిజన్‌లో సుపరిపాలన తొలి అడుగు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 25వ డివిజన్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇంటింటికి తిరిగి పథకాలు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో 25 డివిజన్ ప్రెసిడెంట్ పులివర్తి అజయ్ ,డిప్యూటీ మేయర్ వేమూరు బుజ్జి ,అబ్జర్వర్ తాత ప్రసాద్ 145 బూత్ ఇంచార్జ్ శిఖకొల్లిసత్యనారాయణ, 143 బూత్ ఇంచార్జ్ తిరునల్వేలి కన్నయ్య , 139 బూత్ ఇంచార్జ్ పబ్బిశెట్టి సురేష్ డివిజన్ సెక్రెటరీ పబ్బిశెట్టి భాస్కర్ . సాక్షి సుజాత, సీనియర్ నాయకులు పీఎస్ బాబు, 23వ డివిజన్ ప్రెసిడెంట్ పవన్ స్వామి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగుకార్యక్రమం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 10)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం ప్రతి స్కూల్ లో నిర్వహించమని ఇచ్చిన ఆదేశాలతో గురువారం మాచర్ల మండలంలోని లింగాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించారు. ఈ సమావేశంలో స్కూల్‌లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్ సైదా, సుమతి, సుందరరావు, ఫీల్డ్ అసిస్టెంట్, నరసింహారావు, అంగన్ వాడి టీచర్ సైదమ్మ, స్కూల్ చైర్మన్ చెన్నుబోయిన. శ్రీలత పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతి, తల్లికి వందనం మీద సమావేశం నిర్వహించారనీ తెలియజేశారు.

# రాష్ట్ర విద్యావ్యవస్థలో విప్లవానికి నాందిగా మెగా పీటీఎంలు

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 10)**

రాష్ట్రప్రభుత్వం, మంత్రి లోకేష్ ప్రతిష్మాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్‌లు విద్యావ్యవస్థలోనే కొత్తవిప్లవానికి నాందిగా నిలవబోతున్నాయని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో అన్నివిధాలుగా దెబ్బతిన్న పాఠశాల విద్యకు కొత్త ఊపిరిలు ఇవ్వడంతో పాటు అయిదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారాయన. వినుకొండ ఒకటో వార్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు గిన్నిస్ బుక్ రికార్డు దిశగా ఒకేరోజు 2 కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని విజయవం తంగా నిర్వహించామన్నారు. పీటీఎంతో పాటు ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆట పాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ నో బ్యాగ్ డే అమలు చేస్తున్నామన్నా రు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాల్లో దేశంలోనే 3వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని జగన్ 19వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మాతృభాషకు తీరని నష్టం చేకూర్చారని, మాతృభాషలో విద్య నేర్చుకునే హక్కును కూడా కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మెగా పీటీఎంల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా విద్యా రంగాన్ని ఆధునికంగా మార్చుతూ ప్రపంచానికి అవసరమైన మేలిమి మానవ వనరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ముందుకు తీసుకెళ్తున్నారని వెల్లడించారు. పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఎంతమంది పిల్లల్ని చదివిస్తే అంతమందికి రూ.13 వేల చొప్పున అర్హులైన 67.27 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో దాదాపు రూ.10 వేల కోట్లు జమ చేశామన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడమనేది ఒక అదృష్టంగా, గర్వకారణంగా భావించే మంచి రోజులు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క భవనం కూడా నిర్మించలేదని, కనీసం మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయలేకపోయారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# యర్రంరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**

గురుపౌర్ణమి సందర్భంగా గురువారం దర్శి రోడ్డులోని షిరిడి సాయిబాబా మందిరంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రం వెంకటరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కలువా సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఎర్రం వెంకటరెడ్డి దంపతులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎర్రం వెంకటరెడ్డి దంపతులు పాల్గొన్నారు.



# ఐటీవరంలో విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 10)**

శుక్రవారం పుల్లలచెరువు మండలం ఐటీ వరం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన, ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి , గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, దర్శి టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి హాజరవుతారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని

# 35వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 35వ డివిజన్, 153 బూతు లో సుపరి పరిపాలన లో తొలి అడుగు లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ పాడిబండ్ల వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ గోగినేని రామారావు , రాష్ట్ర కార్యదర్శి కామరాజు గడ్డ కుసుమ కుమారి,డివిజన్ అధ్యక్షుడు రాజేష్,153 బూత్ ఇంచార్జి గోరంట్ల అనురాధ ,35 డివిజన్ అబ్జర్వర్ సురేష్ , సభ్యులు, మారెళ్ళ నాగలింగేశ్వరరావు, మారెళ్ళ వాసు బాబు పాల్గొన్నారు.



# దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలి

### ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 10)**



దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆకాంక్షించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ కళాశాల నిర్మాణానికి ఇనుకొల్లు పిచ్చిరెడ్డిగారు రెండు ఎకరాల స్థలం ఇచ్చి అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఇంకా దాతలు ముందుకు వచ్చి కళాశాలకు తమ వంతు సాయం అందించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ఎర్ర మోతు శ్రీనివాసులు, ఎంఈఓ రంగయ్య, ఎంపీడీవో జగదీష్, డిప్యూటీ ఎంపీడీవో నాగూర్ వలి, సర్పంచ్ కదిరి భాస్కర్, కళాశాల ప్రిన్సిపల్ అల్లూరయ్య, మాజీ వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి, బిఎల్ఎన్ శాస్త్రి, వైద్యాధికారి వీరబాబు, సా రెడ్డి యోగిరెడ్డి, సారెడ్డి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com